క్లుప్తంగా

అడవులను సంరక్షించాలి



ధర్పల్లి: అడవులను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని సంరక్షించాలని, అటవీ సంపదను కాపాడుకునే బాధ్యత అందరిపైన ఉందని ఇందల్వాయి ఎఫ్ఆర్వో రవి మోహన్‌భట్ అన్నారు. మండలంలోని మద్దుల్ తండాలో సోమవారం అడవులు, వన్యప్రాణుల సంరక్షణపై ఆయన గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అడవిలో చెట్లు నరికిన, వన్యప్రాణులను వేటాడిన, నిప్పు పెట్టిన అటవీ సంరక్షణ చట్టం కింద కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్, ఆసిఫ్ వుద్దిన్. సెక్షన్ ఆఫీసర్ ఆనంద్ , సురేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌ను బదిలీ చేయాలి



నిజామాబాద్‌రూరల్(డిచ్‌పల్లి): తెలంగాణ విశ్వవిద్యాలయంలో రూ.18 కోట్లతో నిర్మిస్తున్న సైన్స్ బిల్డింగ్‌ను కాంట్రాక్టర్ నాసిరకంగా కడుతున్నారని, వెంటనే అతడిని బదిలీ చేయాలని పీడీఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. పీడీఎస్‌యూ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆయన బిల్డింగ్ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని వేరే కాంట్రాక్టర్‌కి పనులు అప్పగించాలని డిమాండ్ చేశారు. లేనిచో నాసిరకంగా పనులపై వీసీకి, రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. నాయకులు రవీందర్, అక్షయ్, హన్మండ్లు, మణికంఠ, సాయికృష్ణ, భాస్కర్, ప్రవీణ్, సాయిప్రకాష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

15 తీర్మానాలకు ఆమోదం



నిజామాబాద్‌రూరల్(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలో ఇటీవల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్‌లో 15 తీర్మానాలను ఆమోదించినట్లు జిల్లా అధ్యక్షులు రాచకొండ విగ్నేష్ తెలిపారు. తెయూలో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిందనకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు లవిశెట్టి ప్రసాద్, దినేశ్, శివ, రఘు, బాబు, కిరణ్ పాల్గొన్నారు.

కనీస పింఛన్ అందించాలి



నిజామాబాద్ సిటీ: వివిధ సంస్థల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన వారికి కనీస పింఛన్ ఇవ్వాలని ఈపీఎఫ్ 95 మంది పింఛన్‌దారులు కోరారు. ఈమేరకు సోమవారం వారు నగరంలోని పీఎఫ్ కమిషనర్ గణేష్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. కనీస పింఛన్ ప్రకటన పార్లమెంట్ ఎన్నికలకు ముందే ప్రకటించాలని, దీనిపై ప్రధాని నరేంద్రమోదీ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, టీఎస్ఆర్టీసీ రిటైర్డు అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనందం, ఎన్ఎండీసీ చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్‌జీ పద్మరావు ఉన్నారు.

బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించండి



ఖలీల్‌వాడి: బీడీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని స్టేట్ బీడీ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐటీయూసీ అనుబంధం) నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం వారు నగరంలోని పీఎఫ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, పీఎఫ్ కమిషనర్ గణేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నర్సింగరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. యూనియన్ ప్రతినిధులు గోవర్ధన్, ముకురం, రంగారెడ్డి, భానుచందర్, దేవదాస్, మహేష్ కుమార్, శాంత, రాధా, అనసూయ, కడారి రాములు పాల్గొన్నారు.

రూ.లక్షతోపాటు బంగారం ఇవ్వాలి

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్

సుభాష్‌నగర్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పేదింటి తల్లిదండ్రులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద రూ.లక్షతోపాటు తులం బంగారం ఇవ్వాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో సోమవారం 895 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డ పెళ్లికి వారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష అందజేస్తుందని, చెక్కుల జారీలో జాప్యం జరుగుతుందని పేర్కొన్నారు. అర్జీ పెట్టుకున్న అర్హులందరికీ త్వరగా చెక్కులు అందజేసేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమల్జేస్తుందని తెలిపారు. ఆడబిడ్డల తల్లిదండ్రులకు రూ.లక్షతోపాటు తులం బంగారం పథకం అమలు కోసం ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపిడి స్రవంతిరెడ్డి, కార్పొరేటర్లు న్యాలం రాజు, మల్లేష్ యాదవ్, పంచరెడ్డి ప్రవళిక, మెట్టు విజయ్, వెల్డింగ్ నారాయణ, సుక్క మధు, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కేశ వేణు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

నేటి చిత్రం..



ఎన్టీఆర్ చౌరస్తాలో బస్‌షెల్టర్ లేక ఎండలో నిలబడిన ప్రయాణికులు

బస్‌షెల్టర్ ఏర్పాటు చేయండి

నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో బస్‌షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు ఎండలో నిలబడి బస్సుల కోసం ఎదురుచూస్తున్నారు. దీంతో ఎండవేడిమికి తట్టుకోలేక వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు స్పందించి బస్‌షెల్టర్‌ను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. – సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

నూతన కార్యవర్గం

ఆర్టీసీ రీజినల్ బీసీ ఉద్యోగుల సంఘం..



ఖలీల్‌వాడి: జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కరిపె రవీందర్, కోశాధికారి విఠల్ ప్రభాకర్ ఆధ్వర్యంలో నిజామాబాద్ ఆర్టీసీ రీజినల్ బీసీ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గంను సోమవారం ఎన్నుకున్నారు, అధ్యక్షుడిగా అనిల్‌పవార్, ప్రధాన కార్యదర్శి గణేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ లింబాద్రిస్వామి, తదితర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం వారు రీజినల్ మేనేజర్ జానిరెడ్డి, డిపో మేనేజర్ ఆనంద్, పర్సనల్ ఆఫీసర్ పద్మజలను కలిసి సన్మానించారు. కార్యవర్గాన్ని వారు అభినందించారు. ఆర్టీసీ ఉద్యోగులకు 21 పీఆర్సీ, ఫిట్‌మెంట్ ప్రకటించినందుక సీఎం రేవంత్‌రెడ్డికి, రవాణాశాఖ మంత్రి ప్రభాకర్‌కి, టీఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బస్వరాజు, నాగరాజు, శివసాగర్, ప్రసాద్, రాజు, నర్సయ్య, విఠల్, హన్మంత్‌రావు, భాస్కర్ తదితరులున్నారు.

టీపీఎస్‌ఏ..



మోపాల్(నిజామాబాద్‌రూరల్): తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సంఘం (టీపీఎస్ఏ) రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లేష్ ఆధ్వర్యంలో మండల పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా అఖిలేష్ పటేల్, ప్రధానకార్యదర్శిగా నర్సింహులు, ఉపాధ్యక్షురాలిగా పద్మజా, సహాయ కార్యదర్శిగా హరీష్, కోశాధికారిగా మృదుల, కార్యవర్గసభ్యులుగా స్వప్న, సాయికుమార్ గౌడ్, వెంకటేష్, శ్యామ్, చైతన్య ఎన్నికయ్యారు. జీపీ కార్యదర్శులు స్వరూప, మహేష్, నవీన్‌కుమార్, హనుమాన్ రాజ్, ధీరజ్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

సీసీరోడ్డు పనులు ప్రారంభం



సిరికొండ: మండలంలోని కొండూర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు సోమవారం ప్రారంభించారు. సిరికొండ సొసైటీ చైర్మన్ గంగాధర్, సురేష్‌రెడ్డి, రాజారెడ్డి, దశరథ్ రెడ్డి, నవీన్‌రెడ్డి, రవింధర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, సదానందరెడ్డి, భాస్కర్‌రెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.

ధర్పల్లి మండలంలో..



ధర్పల్లి: మండలంలోని దుబ్బాక్, సితాయిపేట్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులను గురువారం ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్, కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఎంపీడీవో బాలకృష్ణ, ఏవో ప్రవీణ్‌కుమార్, ఎంపీటీసీ పెండ గంగాధర్, ఆర్మూర్ బాలరాజ్, చెలిమెల నర్సయ్య, అశోక్ పాల్గొన్నారు.

ప్రముఖులకు సన్మానం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ సంఘ భవనంలో సోమవారం ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్‌బిన్‌ను సంఘ ప్రతినిధులు సన్మానించారు. అధ్యక్షుడు రవీందర్, భోజాగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి,లింగన్న,లింగయ్య ఉన్నారు.

సిరికొండ మండలంలో..



సిరికొండ: ఇటీవల లొంక జాతరలో సిరికొండకు చెందిన కర్క వినోద్, భక్తుల కోసం తాగు నీటి సౌకర్యం కల్పించారు. ఈసందర్భంగా మండల కేంద్రంలో సోమవారం ఆయనను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఆలయ కమిటీ సభ్యులు బడాల సంతోష్, మంగళి గంగాధర్, రాజ్‌కుమార్, శోభన్, హేమంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాప్యంలో సమస్యలపై సెమినార్



ఖలీల్‌వాడి: వృద్ధాప్యంలో వస్తున్న వివిధ రకాల మానసిక సమస్యలు, వాటికి నూతన చికిత్స విధానంపై సోమవారం హైదరాబాద్‌లో సెమినార్ నిర్వహించినట్లు డాక్టర్ విశాల్ తెలిపారు. సెమినార్‌లో వక్తలు పలు అంశాలపై అవగాహనక కల్పించారు. అనంతరం వారికి ప్రశంసాపత్రాలు అందించారు. డాక్టర్ గీతంసాహు, నిలాంజనపాల్, ప్రసాద్‌రావు తదితరులు ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



ఖలీల్ వాడి: నగరంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో సోమవారం విశ్వరత్న బౌద్ధి సత్వ అంబేడ్కర్ దళిత కల్యాణ సమితి జిల్లా కమిటీ క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. నాయకులు గంగాధర్, కేశవేణు, పంచరెడ్డి చరణ్, సంతోష్ ఉన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని మంచిప్ప ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ఓఎన్‌జీసీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ, ఎంపీ ధర్మపురి అర్వింద్ ఫొటోలతో ముద్రించిన బ్యాగులను బీజేపీ మండల అధ్యక్షుడు ద్యాప రవి కుమార్ పంపిణీ చేశారు. నాయకులు, గ్రామస్తులు గొల్ల శ్రీనివాస్, బలుసు శ్రీనివాస్, జగదీష్, నరేందర్, దేవిదాస్, భూపతి, సత్యనారాయణ, ప్రకాశ్, లింగం, గంగారెడ్డి, సాగర్, నవీన్, సురేష్, నర్సాగౌడ్, వికాస్, ఉపాధ్యాయులు ఉన్నారు.

తైక్వాండో బెల్ట్‌ల ప్రదానం



నిజామాబాద్‌నాగారం: క్యూరియస్ తైక్వాండో అకాడమీలో సోమవారం క్రీడాకారులకు కలర్ బెల్ట్‌లు ప్రదానం చేశారు. అకాడమీ కోచ్ మాస్టర్స్ వినోద్‌నాయక్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ నిర్వహించి ప్రతిభ చూపిన క్రీడాకారులకు బెల్టులు అందజేశారు. క్రీడాకారులు వ్యాయమ ఉపాధ్యాయ అసోసియేషన్ అధ్యక్షులు అజ్మత్‌ఖాన్, కార్యదర్శి మీసాల ప్రశాంత్ ఉన్నారు.

ఆలయంలో ఎమ్మెల్సీ పూజలు



ఖలీల్‌వాడి: నగరంలోని కోటగల్లీ మర్కండేయ ఆలయంలో ఎమ్మెల్సీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు మార్కండేయ చిత్రపటాన్ని అందించి, సన్మానం చేశారు. నాయకులు కేశవేణు, రత్నాకర్, సంతోష్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ ప్రసంగాన్ని అడ్డుకోవడం సరికాదు

నిజామాబాద్‌అర్బన్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశంలో ఎమ్మెల్సి రఘోత్తంరెడ్డి ప్రసంగంను కొందరు టీచర్ల సంఘం నాయకులు అడ్డుకోవడం సరికాదని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టీచర్ల సమస్యలపై ప్రసంగించేందుకు రఘోత్తంరెడ్డి ప్రయత్నించగా అడ్డుకోవడం హేయమైన చర్య అన్ని అన్నారు.

సాగునీరు అందేదెలా?

- తెరుచుకోని కొండెం చెరువు తూము
- నీళ్లు అందక ఎండుతున్న వరి



సాగునీరు అందక ఎండిపోతున్న వరి పంట

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని మంచిప్ప కొండెం చెరువు ఆయకట్టుకు సాగునీరు అందకపోవడంతో వరి పంట ఎండుముఖం పట్టింది. చెరువులో నీళ్లున్నా.. తూము చెడిపోవడంతో నీళ్లు అందక సుమారు 30 ఎకరాల్లో సాగుచేసిన వరి ఎండిపోతుంది. దీంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తూము షెట్టర్ తెరుచుకోకపోవడంతోపాటు భూగర్భజలాలు అడుగంటి బోరుబావులు వట్టిపోయాయని వాపోతున్నారు.

మరమ్మతులు చేస్తేనే..

మండలంలోని కొండెం చెరువుకు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నూతనంగా తూము నిర్మాణం చేపట్టారు. నిర్మాణ సమయంలో అధికారులు, ప్రాజెక్ట్ ఇంజనీర్ల పర్యవేక్షణ లేకపోవడంతో తూము షెట్టర్ సక్రమంగా బిగించలేదు. దీంతో వర్షాలు కురిసిన సమయంలో తూము నుంచి నీరు వృథాగా పోతుండటంతో మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టారు. కానీ ఇప్పుడు పంట ఎండుముఖం పట్టిన సమయంలో తూము తెరుచుకోవడం లేదు. వారం రోజుల క్రితం ప్రాజెక్ట్ అధికారులు ప్రయత్నించినప్పటికీ.. తూము షెట్టర్ తెరుచుకోలేదు. ఈవిషయాన్ని నీటిపారుదల శాఖ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. వెంటనే తూముకు మరమ్మతులు చేపట్టి సాగునీరు అందించాలని రైతులు కోరుతున్నారు. ఈవిషయమై ప్రాజెక్ట్ డీఈ బాల్‌రాజు వివరణ కోరగా, కొండెం చెరువు తూము షెట్టర్‌ను తెరిచేందుకు ప్రయత్నించామని తెలిపారు. మరోసారి ప్రయత్నించి ఎలాగైనా తూము షెట్టర్ తెరిచి సాగునీరు అందిస్తామన్నారు.



దెబ్బతిన్న కొండెం చెరువు తూము

నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిద్దాం



మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

నిజామాబాద్‌రూరల్(డిచ్‌పల్లి): అణగారిన వర్గాలకు విద్యను దూరం చేసే నూతన జాతీయ విద్యా విధానాన్ని విద్యార్థులు వ్యతిరేకించాలని, ఇందుకోసం ఐక్యంగా ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు పిలుపునిచ్చారు. ఈమేరకు సోమవారం తెలంగాణ యూనివర్సిటీలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం–2020ను సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు తిరస్కరించాలని కోరారు. యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. సంఘ నాయకులు రఘురాం, రెహమాన్ ప్రొఫెసర్ పున్నయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్ చారి, స్వామి, కరక గణేష్, రాచకొండ విఘ్నేష్, జన్నారం రాజేశ్వర్, నవీన్ కృష్ణ, అజయ్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

నిధుల మంజూరు

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని గౌడ సంఘానికి ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ. 4లక్షలు మంజూరయ్యాయి. ఆర్మూర్‌లోని ఎంపీ క్యాంప్ ఆఫీస్‌లో సోమవారం ఎంపీ అర్వింద్ గౌడ కుల సంఘం సభ్యులకు నిధుల ప్రొసీడింగ్ కాపీని అందజేశారు. పార్టీ నేత మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీకి సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. చింత ప్రవీణ్, రెంజెర్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల బాండ్ల వివరాలు తెలపాలి

ఆర్మూర్‌టౌన్/బోధన్: ఎస్బీఐ(స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా)లో వివిధ రాజకీయ పార్టీల ఎన్నికల బాండ్ల వివరాలను ప్రజల ముందుంచాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సీపీఎం, సీపీఐ(ఎం) పార్టీల ఆధ్వర్యంలో సోమవారం ఆర్మూర్, బోధన్‌లోని ఎస్బీఐ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం రాజకీయ పార్టీల ఎన్నికల బాండ్ల వివరాలను తెలపాలని బ్యాంక్ మేనేజర్లకు వినతి పత్రం అందజేశారు. నాయకులు సిద్దల నాగరాజు, ఎస్కే అమీర్, జవహర్ సింగ్, రఫీక్, శంకర్‌గౌడ్, యేశాల గంగాధర్, కుమార్‌స్వామి, గోపి, గోవింద్ పాల్గొన్నారు.

పన్నులను వందశాతం వసూలు చేయాలి

రుద్రూర్: గ్రామాల్లో పన్నులను ఈ నెల 20లోపు వందశాతం వసూలు చేయాలని బోధన్ డీఎల్‌పీవో సాయిబాబా సిబ్బందిని ఆదేశించారు. కోటగిరి ఉమ్మడి మండలంలో పన్ను వసూళ్ల కోసం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌ను సోమవారం ఆయన పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యదర్శులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	65,700	వెండి (కిలో)	76,200
22 క్యారెట్స్	60,590	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు


చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	45	60
బెండకాయ	50	70	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	40	60	దోసకాయ	25	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	30	50
కాకరకాయ	50	70	గోబిపువ్వు	50	70
వంకాయ	40	60	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	50	70
పుదీనా	35	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్




ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	భీమా (తెలుగు) - 10.50, 1.40, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	ప్రేమలు (తెలుగు) - 1.30, 7.30; రికార్డ్‌బ్రేక్ (తెలుగు) - 4.30; ఆపరేషన్ వాలెంటైన్(తెలుగు)-10.30
స్క్రీన్-3	గామి (తెలుగు) - 10.30, 1.30, 4.30, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	శైతాన్ (తెలుగు) - 10.20, 1.20, 4.20, 7.20, 10.20
స్క్రీన్-2	గామి (ఇంగ్లిష్) - 10.00, 1.10, 7.35, 10.45; ప్రేమలు (తెలుగు) - 4.20
స్క్రీన్-3	భీమా (తెలుగు) - 12.20, 6.55; డ్యూన్-2 (ఇంగ్లిష్) - 3.25; ఆపరేషన్ వాలెంటైన్(తెలుగు) - 10.00
స్క్రీన్-4	బాబు (తెలుగు) - 1.30; రికార్డ్ బ్రేక్ (తెలుగు) - 4.15; ప్రేమలు (తెలుగు) - 10.15
దేవి	ప్రేమలు (తెలుగు)
నటరాజ్	శైతాన్ (హిందీ)
లలితామహల్	భీమా (తెలుగు)
విజయ్	గామి (తెలుగు)

శిశుగృహకు పాల ఉత్పత్తుల వితరణ



నిజామాబాద్‌నాగారం: జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్ మాతశిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలోని శిశుగృహకు సోమవారం చిన్నారులకు అవసరమైన పాల ఉత్పత్తులను పృథ్వీ అపార్ట్‌మెంట్ నిర్వాహకులు ఎ.రాజు, నాగేశ్వర రావు అందజేశారు. జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖాధికారి రసూల్ బీ పాల్గొన్నారు.

పంటపొలాల పరిశీలన



బోధన్: రెంజల్ మండలంలోని బాగేపల్లి గ్రామ శివారులో సోమవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్ వరి పంటపొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఏఈవోలు చేసిన పంట నమోదు వివరాలను పరిశీలించారు. రైతులు తదితరులు పాల్గొన్నారు.